# ప్రేమారావు ప్రేమకథ

కె. శైలజ

ప్రేమారావు. బి యస్. సి. రెండో ఏడు పూర్తవగానే, వెంకట సుబ్బలక్ష్మితో పెళ్ళి జరిగి పోయింది. క్లాసులో తన దగ్గరి స్నేహితులకు మాత్రం శుభలేఖలు యిచ్చాడు. అమ్మాయిలకు మాత్రం తన పెళ్ళి గురించి తెలియ కుండా వుంచాలనుకున్నాడు. చెప్పవద్దని స్నేహితుల్ని బ్రతిమిలాడు తున్నాడు. వాళ్ళు సరేననుకుని ఒప్పుకున్నారు. పాపం! ప్రేమారావు పూర్ బాయ్. ఎంతయితే దాచి పెట్టాలనుకున్నడో "అతిరహస్యం బట్టబయలు" అన్నట్లు బయటపడింది. అదీ ఎలా అంటే రామారావు, అతని చెల్లెలు సురేఖ ప్రేమారావు ఒకటే క్లాసవడంవల్ల. సురేఖ అన్నకు యిచ్చిన శుభలేఖ మిగతా క్లాసమ్మాయిలకు చూపించింది. అదీ పెళ్ళయి పోయిన చాల రోజులకు. అమ్మాయిలందరూ అది చూచి ఓహో! అంటే ఓహో! అనుకుని. ఏ మాత్రం కుతూహలం కనపర్చక వూరుకున్నారు ఎందుకంటే వారితో ప్రేమారావును ప్రేమించిన అమ్మాయిలు ఎవరూ లేరుగనక.

కాని ప్రేమారావు మాత్రం పెళ్ళయి పోయినా. తనను ఎవరూ ప్రేమించేవాళ్ళు లేరని తెగ నీరస పడిపోవడం మొదలు పెట్టాడు. ఈ జబ్బు కొత్తగా పట్టుకుంది ప్రేమారావుకు. స్నేహితులతో, క్లాస్‌మేట్ మాధురిని ప్రేమిస్తానని పందెం వేశాడు. మాధురి తన వల్లో పడగానే చల్లగా తప్పుకుంటానన్నాడు. ఈ విషయం మాత్రం రామారావుకు తెలీకుండా జాగ్రత్త పడ్డాడు. కాని ఒక పొరపాటు చేశాడు. ఏమంటే? తన భార్య గురించి మామగారి గురించి అందరి ఫ్రెండ్సుతోపాటు రామారావుకు చెప్పడం. ఈ విషయాలన్నీ రామారావు సురేఖతో చెప్పేవాడు. సురేఖ మాధురితో చెప్పేది. చెప్పిన మాటల్లో ముఖ్యమైనవి ఏమిటంటే. "ప్రేమారావు పెళ్లాం సుబ్బలక్ష్మి ఆరోక్లాస్ చదివిందని ప్రేమారావు పండగకని వెళ్ళి అలక సాగించి యింటికి తిరిగి వచ్చేశాడని. కారణ మేమిటంటే. మామగారు వాచీ కొనివ్వలేదని. ఇది చూచి. హడలిపోయిన పల్లెటూరిమామ వాచి కొనిచ్చాడని. యిలా ప్రతి విషయానికి మామగారిని భయపెడుతుంటాడని. ఇంకా ప్రేమారావు మామగారిని జడిపించి ఒక రేడియో. స్కూటర్. ఒక చిన్న యిల్లు కొనివ్వమనడానికి సిద్ధంగా వున్నాడనీను" ఇలాంటి వన్నీ సురేఖ చెబుతుంటే "అల్లుడైన వామనుడు ముక్కోర్కెలతో ముంచుతాడు మామను." అని పదే పదే నవ్వేది మాధురి. ఎందుకంటే తన కంటే పొట్టిగా వుండి చూడ్డానికి పీలగా వుండే ప్రేమారావు యింతటి హీరోనా! అని తల్చుకోగానే అప్రయత్నంగా నవ్వు

వచ్చేది మాధురికి.

* * *

తన పెళ్ళి గురించి క్లాసు అమ్మాయిలకు తెలిసిందని ప్రేమారావుకు తెలీలేదు. అంతెందుకూ రామారావుకే తెలీదని సురేఖ మిగతా అమ్మాయిలతో చెప్పిన విషయం సురేఖ ఈ విషయంలో జాగ్రత్త పడింది తను శుభరేఖ చూపించినట్టు అన్నతో చెప్పలేదు. ఎందుకంటే రామారావు చెల్లెలితో ఈ విషయం ఎవరితో చెప్పవద్దన్నాడు అన్నతో "అలాగే" అంది సురేఖ. కాని అందరికీ చెప్పేసింది తన ప్రేమ విషయం మాత్రం రామారావుకు చెప్పలేదు ప్రేమారావు. ఒక వేళ సురేఖ ద్వారా బయట పడితే తన ప్లానంతా దండుగవుతుందని కొద్ది రోజుల్లోనే తనప్లాన్ అమలు జరపడం మొదలు బెట్టాడు బాటనీ లెక్చరర్ యింపార్టెంట్ టాపిక్స్ మీద నోట్సుయిస్తున్నారు ఇదే మంచి సమయం అనుకుని వరుసగా రెండు రోజులు క్లాసు ఎగేశాడు మూడో రోజు మాధురి దగ్గరికి వెళ్ళాడు

"మాధురిగారు" అంటూ పిల్చాడు.

ఏదో సీరియస్‌గా చదువుకుంటున్న మాధురి ఉలిక్కిపడి తలెత్తింది

"ఒకసారి మీ బాటని నోట్సు యిస్తారు!" ఎంతో మర్యాదగా అడిగాడు

"నా నోట్సా? ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగింది మాధురి.

"నా ఫ్రెండు. నేను రెండు రోజుల నుండి క్లాసుకు రావటం లేదు కాబట్టి మీ నోట్సు యిస్తే రాసుకుని యిచ్చేస్తాం" అన్నాడు ప్రేమారావు

"ఇవ్వనా, వద్దా?" అని సందేహించింది మాధురి

"ప్లీజ్! యివ్వరూ, రేపు యిచ్చేస్తాం" అంటూ బ్రతిమిలాడడం మొదలు పెట్టాడు.

"పో నీ లే పాపం! క్లాసులో బుద్ధిగా వుంటాడు. ఎవ్వరి కేదేమో? అయినా ప్రేమారావు, తనూ పదవతరగతి నుండి క్లాస్‌మేట్సు యిస్తే పోయేదేముందీ? అనుకుంటూ యిచ్చింది మాధురి.


*

మర్నాడు ప్రేమారావు మాధురికి నోట్సు యివ్వకుండా, వేరే క్లాసమ్మాయికిచ్చి మాధురికివ్వమన్నాడు ఆ అమ్మాయి మాధురికి నోట్సు యిచ్చింది నోట్సు చూడగానే ఆశ్చర్యపోయింది మాధురి నోట్సుకి చక్కని రంగు రంగుల అట్టవేసివుంది తను అట్టలేకుండాకదూ యిచ్చింది. పాపం! ప్రేమారావు మంచివాడు. తన నోట్సు పాడవకుండా శ్రద్ధ తీసుకున్నాడని సంతోషించింది బాటని లెక్చరర్ ఆ రోజే చెప్పారు.

## ఆయుఃప్రమాణాన్ని తగ్గించే టెలిఫోన్

టెలిఫోన్ల మూలంగా ఆయుఃప్రమాణం మూడేళ్ళు తగ్గిపోతుందని అమెరికాలో డాక్టర్లు తెలియజేస్తున్నారు. టెలీఫోన్ మానవుని నరాల వ్యవస్థపై ప్రతికూల ప్రభావం కలుగజేస్తుందని డాక్టర్లు అభిప్రాయ పడుతున్నారు ఫోనులో ఎదురు చూస్తున్న ముఖ్య సమాచారం ఏ విధంగా పరిణమిస్తుంది అన్న ఆతృత దీని మూలంగా వచ్చే నరాల ఉద్రిక్తత ఫోన్ మోగినప్పుడల్లా గుండె వేగంగా కొట్టుకోవడం ఇవన్నీ మానవుని ఆయుఃప్రమాణం క్షీణించిపోవడానికి దారి తీస్తాయని డాక్టర్లు చెబుతున్నారు బొరా! ఏమిటీ వైపరీత్యం!


— వసంత



రెండు రోజుల్లో ఎగ్జామినేషన్ పెడతానని త్వరగా భోజనం కానిచ్చి నోట్సు తీసింది మాధురి రెండు. మూడు పేజీలు తిరిగిపోయాక, హఠాత్తుగా మార్జిన్‌లో వ్రాసిన చిన్న అక్షరాలు ఆకర్షించాయి అవి మాధురి వ్రాసినవి కావు "ఏమిటబ్బా?" అనుకుంటూ చదివింది "ప్లీజ్ ఓపెన్ ది కవర్" అనివుంది. గబ గబగా కవర్ పూడదీసింది మడతలు పెట్టిన చిన్న పేపర్ క్రింద పడింది ఆశ్చర్యపోయి విప్పి చూచింది మాధురి అది ప్రేమారావు మాధురికి వ్రాసిన ప్రేమ లేఖ చదవడం మొదలు పెట్టింది మాధురి "డియర్ మాధురీ నిన్ను చూస్తూంటే నా మనసు ఏదోలా అయిపోతూంటుంది. ఇదంతా ఏమిటో నాకు అర్థం కావడం లేదు. దీన్ని కవులు ఏమంటారోగాని నేను మాత్రం ప్రేమం టాను అంటే నిన్ను నేను ప్రేమిస్తున్నాను. నువ్వు కూడ నన్ను ప్రేమిస్తున్నావని నాకు నమ్మకంగా వుంది నన్ను అర్థం చేసుకుంటావు కదూ! వుంటాను" పేరు మాత్రం అర్థంగాకుండా గెలికేశాడు

"రాస్కెల్! ప్రేమట. ప్రేమ పెళ్ళయిన వెధవకి ప్రేమేమిటి? హాయిగా పెళ్ళానికి వ్రాయకూడదు ఈ ప్రేమ లేఖ ఇదేం పోయేకాలం వీడికి? ఎలా బుద్ధి చెప్పడం వీడికి?" ఆలోచనలో పడ్డ మాధురికి ఎగ్జామినేషన్ గుర్తొచ్చింది. 'హా! వీడి గురించి ఆలోచిస్తే అయినట్టే"

# ఆరోగ్యనిధి



డా. ఎస్. ఆంజనేయులు

## 7. కీళ్ల నొప్పులు - గుండె జబ్బులు

పదేళ్ళలోపు పిల్లలకు కీళ్ళజ్వరం వస్తే జ్వరానికి కీళ్ళనొప్పులకు ఏవోబిళ్ళలు తెచ్చి స్వంత వైద్యం చేయటం మంచిదికాదు. కీళ్ళ జ్వరం ప్రమాదమయింది కాదు దీర్ఘమయిందీ కాదు వారం పదిరోజుల్లో పూర్తిగా తగ్గిపోతుంది కాని దీని ప్రభావం కొన్నేళ్ల తర్వాత బయట పెడు తుంది. బాధ పెడుతుంది. కీళ్ళ జ్వరం తర్వాత గుండె జబ్బులు వస్తుంటాయి సాధారణంగా. జ్వరానికేగాకుండా డాక్టరు సలహా ప్రకారం మందులువాడితేమాత్రం గుండెజబ్బులు రావు మందులు చాలా రోజులు వాడాలి రోగి తిరి తిరుగుతున్నా జ్వరం లేనప్పుడు మందులెందుకని చాలా మంది, డాక్టరు సలహాను తోసిపుచ్చుతారు. అప్పటికి వారి నిర్ణయం సబబుగానే వుండవచ్చు తీరా గుండె జబ్బు వచ్చాక విచారించక తప్పదు గుండె జబ్బుకు మందులేమి వుండవు పూర్తిగా తగ్గించటానికి. ఏ మందయినా తాత్కాలికంగానే పని చేస్తుంది రాయవేలూరులో గుండెజబ్బులకు ఆపరేషన్ చేస్తున్నారు ఇదీ మొదటిదశలోనే. చాలా వ్యయంతో కూడినది ఈ ఆపరేషన్ కీళ్ళ జ్వరం వచ్చిన పిల్లలను డాక్టరుకు చూపించి వారి సలహా ప్రకారం మందు వాడితే గుండె జబ్బులనుండి తప్పించవచ్చు.

---

అనుకుంటూ నోట్సు చదవడం మొదలు పెట్టింది

•

మర్నాడు క్లాసులో మాధురి ముఖభావాలు చదవటానికి తెగ ఆరాటపడ్డాడు ప్రేమారావు మాధురి కులాసాగా క్లాసమ్మాయిలతో మాట్లాడుతూ ప్రేమారావు వైపుకూడ చూడలేదు ప్రేమారావుకు ఒళ్ళుమండిపోయింది. "చూస్తాను" అనుకుని వెళ్ళిపోయాడు క్లాసులోంచి.

• • •

మరో వారం రోజుల తరువాత మాధురికి ప్రేమారావు నుంచి యింకో ఇన్‌లాండ్ లెటర్ వచ్చింది. అది చదివిన మాధురి ప్రక్కనే కూర్చున్న తల్లికిచ్చి చదవమంది. "అదేమిటి ? నాకిస్తున్నావ్ నీ లెటర్ ?" అంటూ ఆవిడ ఆశ్చర్యపోయారు.

"ఫర్వాలేదమ్మా ! చదువు యిప్పుడే వస్తాను." అంటూ తన గదిలోకి పరుగు దీసింది

మాధురి తిరిగి వచ్చిన తర్వాత "ఎవరీ అబ్బాయి ?" ఆశ్చర్యంగా అడిగారావిడ మాధురీ మాట్లాడకుండా తన చేతిలో వున్న చిన్న పేపర్ అందించింది అది చదివిన ఆవిడ మరింత ఆశ్చర్యపోయారు తల్లి ఆశ్చర్యపోతుంటే మాధురి నవ్వుకుని ప్రేమారావు గురించి అంతా చెప్పింది

"ఏమిటీ ? చిన్నప్పటి నుండి నీతో చద

విన ప్రేమారావు యిలాంటి పని చేశాడా ?" ఆశ్చర్యంగా అడిగారు.

"అవునమ్మా ! పెద్దవగానే మనుష్యులు మారిపోవటమేలే ! పిచ్చి ప్రేమారావు తన పెళ్ళి సంగతి నాకు తెలీదనుకున్నాడు. ఎందుకయినా మంచిదని నీకే లెటర్సు చూపించాను రేపు ఎప్పుడైనా నువ్వు ఇలాంటి లెటర్స్ చూస్తే నీకు నామీద నిజంగా అనుమానం రావచ్చు వీడి గురించి ప్రిన్సిపాల్‌కి రిపోర్టు యివ్వడం ద్వారా లాభం లేదు ఎందుకంటే ప్రిన్సిపాల్ వీడు ఒకటే కులం ఒకవేళ ప్రిన్సిపాల్ ఏమన్నా చర్య తీసుకున్నా వీడు నన్ను బతకనివ్వడు వీడి ఫ్రెండ్సందరూ రౌడీలు. అసలే కాలేజీ ఊరికి దూరం. నేను వీడితో గొడవ పెట్టుకోదల్చుకోలేదు. ఈ సారి ఇలాంటి లెటర్స్ వస్తే. చింపి అవతల పడేయి" అంటూ ముగించింది మాధురి.

"ఇలాంటివాళ్ళు గూడ వున్నారా ?" అంటూ ఆశ్చర్యపోయారు ఆవిడ.

* * *

లెటర్స్ ద్వారా తప్ప మాధురితో ముఖాముఖీగా మాట్లాడానికి ధైర్యం లేకపోయింది ప్రేమారావుకి తను వేసిన పందెంలో ఓడిపోవడానికి ఇష్టం లేకపోయింది పాపం ఈ ఉత్తరాయణంతోనే గడిచిపోయింది మూడో సంవత్సరం బి యస్‌సి పరీక్షలు వ్రాసిన మాధురి. వాళ్ళ నాన్నగారికి మద్రాస్ ట్రాన్స్‌ఫర్ అవడంతో వెళ్ళిపోయింది. అయినా ప్రేమారావు తన ఉత్తరాయణం మాత్రం మానలేదు సురేఖద్వారా మాధురి అడ్రస్ సంపాదించి మాధురికి లెటర్స్ మొదలు పెట్టాడు ఎలాగయినా మాధురి నుంచి ఒక ప్రేమలేఖను అందుకోవాలని ప్రేమారావు పట్టుదల. ప్రేమారావు లెటర్స్ ఏవీ మాధురి చూడలేదు, మాధురిఅమ్మగారు అన్నీ చింపి పడేశారు. మాధురి ప్రేమారావు సంగతి పూర్తిగా మరిచి పోయిందనే చెప్పాలి.

* * *

మాధురి యమ్ యస్. సి ఫైనల్ యియర్‌లోకి ప్రవేశించింది. ఆ రోజు ఆదివారం అవడంవల్ల తీరిగ్గా కూర్చుని రికార్డు వెయ్యడం మొదలు పెట్టింది. అంతలో "పోస్ట్" అని వినపడడంతో తలుపు తెరిచింది. పోస్ట్‌మన్ ఒక ఇన్‌లాండ్ అందించి వెళ్ళిపోయాడు. తన పేరు మీదున్న ఇన్‌లాండ్ చూచి చింపి చదివింది మాధురి. లెటర్ పూర్తిచేసిన మాధురి "జిడ్డు వెధవ ! మళ్ళీ వ్రాశాడు ఈ మధ్యలో వీడి లెటర్స్ ఏవీ చూడలేదు తను ఒక వేళ అమ్మ చింపి పడేసిందేమో ! ప్రేమారావని పేరు పెట్టినందుకు వీడు సార్థకం చేస్తున్నాడు" అని ప్రేమారావును తిట్టుతుంటుండగానే తలుపు మళ్ళీ చప్పుడయింది. తలుపు తెరచిన మాధురి ఆశ్చర్యపోయి నిలబడింది. ప్రేమారావు హీరోలా నవ్వుతూ నిలబడి వున్నాడు. ప్రక్కనే ! ప్రేమారావు ఫ్రెండ్ సుందర్ కూడ వున్నాడు.

మెల్లిగా ఆశ్చర్యం నుంచి తేరుకున్న మాధురి "మీరు ! మీరు !" అంటూ ఆగిపోయింది

"అరె ! అప్పుడే నన్ను మర్చిపోయారా నేను ప్రేమారావునండీ. వీడు సుందర్. మనతో చదవలేదూ బి యస్ సి. ?" అంటూ పళ్ళికిలించాడు

మాట్లాడకుండా నుంచుంది మాధురి.

"నా లెటర్ అందలేదూ ? ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ చూడ్డానికి వస్తున్నానని వ్రాశానుగా ?" ధీమాగా అడిగాడు.

హు ! వీడి కెంత ధైర్యం. ఇంటికొచ్చి

సెటర్ అందలేదా ? అంటాడా ?" అనుకుంది మాధురి. అంతలోనే మెరుపులాంటి ఆలోచన తట్టింది మాధురికి 'రండి రండి" అంటూ డ్రాయింగ్ రూమ్‌లోకి ఆహ్వానించింది ఇద్దరూ సోఫాలో సర్దుకూర్చున్నారు

"అమ్మా ! బి యస్ సి లో నా క్లాస్‌మేట్సు నన్ను వెతుక్కుంటూ వచ్చారు. కాఫీ పంపించు అంటూ అక్కడ నుండే పెద్దగా లోపలికి కేక పెట్టింది మాధురి

"ఇప్పుడేం చేస్తున్నారు ?" అంటూ పరీక్షగా ప్రేమారావును చూస్తూ అడిగింది మాధురి

"అప్పే ఏంచెయ్యడం లేదండీ బి ఎస్‌సి తో కెమిస్ట్రీ ఉండిపోయిందిగా " అంటూ నవ్వాడు.

నవ్వుతున్న ప్రేమారావును చూస్తుంటే మాధురికి మండిపోయింది

పోదుమరి ! అమ్మాయిలకి ప్రేమలేఖలు వ్రాస్తూంటే అయినా నీ కదేం పోయేకాలంరా బాబూ !" అనుకుంటూ "అడగడం మర్చిపోయాను ఒంటరిగా వచ్చారా ? లేక జంటగానా ? అంది మాధురి.

"ఒంటరిగా నేమిటండీ ?" సుందర్ వున్నాడుగా జంటగా అన్నాడు ప్రేమారావు సుందర్ వైపు చూస్తూ

"జంటగా అంటే నా ఉద్దేశ్యంలో సతీసమేతంగా రాలేదా ," అని నవ్వుముఖంతో అంది మాధురి.

ఒక్కటలో బాంబు పడ్డట్టు అదిరిపడ్డాడు సోఫాలో ప్రేమారావు.

ఏమిటీ ? సతీసమేతంగానా ? ఏమిటండీ మీరంటున్నదీ ?" ఆశ్చర్యం నటించాడు .

"అవును ! వెంకటసుబ్బలక్ష్మిని తీసుకురాలేదా ? పాపం ఆవిడకూడ చూచేవారుగా ఎగ్జిబిషన్ చాలా అన్యాయం సుమండీ ! మా యింటికి తీసుకురాపోవడం ఎలా ఉన్నారు ఆవిడ ? ఎంతమంది పిల్లలు ? మీరు చాల చెడ్డవాళ్ళు సుమండీ పెళ్ళి చేసుకుంటూ శుభలేఖకూడ యివ్వలేదు సురేఖ చూపించింది పెళ్ళయిన నెలరోజులకు పోనీ యిప్పుడన్నా తీసుకురాలేదు. ఎక్కడున్నారో చెప్పండి నేనే వెళ్ళి చూస్తాను. ఇంకో సంగతి మర్చిపోయాను. మీ మామగారు స్కూటర్ రేడియో. చిన్న యిల్లు కొనిచ్చారా ? ఇంకదేనికి జడిపిస్తున్నారు మీ మామగారిని ? ఫుల్‌స్టాప్ లేకుండా మాధురి అడుగుతున్న ప్రశ్నలకు ప్రేమారావు ముఖం నల్లగా మాడి పోయింది. హఠాత్తుగా లేచి నుంచున్నాడు. సుందర్ కూడ లేచాడు.

"అదేమిటి ? అప్పుడే లేచారు ? సుబ్బలక్ష్మి గారిని తీసుకొస్తారా ? కొంచెం కాఫీ తీసుకుని వెళ్ళండి" నవ్వుతూ అంటున్న మాధురి మాటలు వినిపించుకోకుండా సుందర్ చెయ్యి పట్టుకుని లాగుతూ ఒక్క గెంతులో గుమ్మందాటి వీధిలో పడ్డాడు ప్రేమారావు వెనక నుండి వినిపిస్తున్న మాధురి నవ్వు వినలేక.

కాఫీ తీసుకొచ్చిన తల్లితో "అమ్మా ! ఈ రోజుతో ప్రేమారావు ప్రేమ కథ ముగిసింది" అంటూ పక పకా నవ్వుతూ జరిగిందంతా చెప్పి హాయిగా ఊపిరి పీల్చుకుంది మాధురి

